# పత్రికా ప్రకటన

## వి.ఎం.ఆర్.డి.ఏ గా మారిన వుడా -లోగో రూపకల్పన పోటీలు

వుడా, ఆగష్టు 31: ప్రస్తుతం వున్న వుడా సంస్థ విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటి (వి.ఎం.ఆర్.డి.ఏ గా) మార్పు చెందుతున్న నేపథ్యం లో విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ కు సరిపోయేలా ఒక లోగో ను రూపొందిచుట జరుగుతుందని వుడా వీసీ పి. బసంత్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు . అందు కోసం పోటీలను నిర్వహించనున్నామని, సృజనాత్మకతతో, అర్ధవంతంగా లోగో ఆకట్టుకునేలా రూపొందించగలిగే ఔత్సాహికులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నామన్నారు. ఈ లోగో ను డిజిటల్ ఫామ్ లేదా డ్రాయింగ్ రూపంలో నైనా ప్రదర్శించ వచ్చునని స్పష్టం చేశారు . దరఖాస్తు కోసం వుడా website www.vuda.gov.in నుండి డౌన్ లోడ్ చేసుకొని పూర్తి చేసిన దరఖాస్తుతో ఏదైనా వ్యక్తిగత గుర్తింపు కార్డును జతచేసి సెప్టెంబర్ 15 లోగా వుడా కార్యలయం, 3వ అంతస్తు లో గల పి.ఆర్.ఓ విభాగం నందు అందజేయాలని తెలిపారు. లోగోను రూపొందిచడానికి అవసరమైన పూర్తి సమాచారం www.vuda.gov.in నుండి పొందగలరు . ఈ పోటీలలో మొదటి బహుమతి గా ఒక లక్ష , రెండవ బహుమతి గా 50 వేలు, అందజేయటం జరుగుతుందని తెలిపారు.

ఇతర వివరాలకు 86396 48764 లేదా 99899 99480 నెంబర్లకు సంప్రదించగలరని అన్నారు .

జారీ: పి.ఆర్.ఓ, వుడా